విద్యుత్ రంగంలో అద్భుత ప్రగతి

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్: విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సోమవారం పట్టణంలోని పీవీఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో విద్యుత్ ప్రగతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గృహ, వాణిజ్య అవసరాలకు సైతం ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తోందని వివరించారు. గత ప్రభుత్వాలు విద్యుత్ రంగ సమస్యలను పూర్తిగా విస్మరించడంతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ఇప్పుడు ఆ సమస్య లేదని తెలిపారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, బీఆర్‌ఎస్ నాయకులు విజయ్‌కుమార్, మంకాల్ సుభాష్, మురళీకృష్ణాగౌడ్, సుభాష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, వైజ్యనాథ్, బాసిత్, గౌసొద్దీన్, నీల వెంకటేశం, మణెమ్మ, మచ్చేందర్, డీఆర్‌డీఓ ప్రత్యేక అధికారి జగదేవ్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: బీఆర్‌ఎస్ హయాంలోనే అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నారాయణఖేడ్‌లో సోమవారం విద్యుత్ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌చౌక్ నుంచి జూకల్ కన్వెన్షన్‌హాల్ వరకు విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన మోటారు సైకిల్ ర్యాలీని ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జూకల్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నియోజకవర్గంలో నూతనంగా ఏడు విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, నాయకులు, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


వీధిదీపాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని నోవాపాన్ చౌరస్తా నుంచి రేణుకా ఎల్లమ్మ దేవాలయం వరకు జీబీఆర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో రూ.25 లక్షలతో నిర్మించిన డివైడర్, రూ.18.30 లక్షలతో శాంతినగర్ కాలనీ నుంచి సాకి చెరువు మీదుగా జాతీయ రహదారి వరకు, నోవాపాన్ చౌరస్తా నుంచి ఎల్లమ్మ దేవాలయం వరకు ఏర్పాటు చేసిన వీధిదీపాలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికల రూపొందిస్తూ నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశలపై కక్ష సాధింపు తగదు


పీహెచ్‌సీ ఎదుట ఆందోళన చేస్తున్న ఆశవర్కర్లు

కొండాపూర్(సంగారెడ్డి): ఆశలకు పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డిలోని మార్క్సనగర్ పీహెచ్‌సీ వద్ద ఆశవర్కర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు వైద్యం అందించే దిశగా ఆశవర్కర్స్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు సకాలంలో మందులు అందిస్తున్నారన్నారు. ఆశలు ప్రారంభం నుంచి నేటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అన్ని శిక్షణలు పూర్తి చేసి రికార్డులు రాయడం, వైద్య పరీక్షలు, ఆన్‌లైన్, తదితర పనులు చేస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన ఆశలపై ఇప్పుడు ప్రభుత్వం పరీక్ష పెట్టి వాటిలో ఉత్తీర్ణత సాధిస్తేనే ఆశలకు సర్టిఫికెట్ ఇస్తామని, లేకుంటే విధుల నుంచి తొలగిస్తామని చెప్పడం సరైంది కాదన్నారు. ఆశలకు నష్టం కల్గించే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, వరలక్ష్మి నాయకురాలు, వీరమని శారద, సునీత, షహాని అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



కొండాపూర్: పోతిరెడ్డిపల్లిలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు


న్యాల్‌కల్: బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

కొండాపూర్(సంగారెడ్డి): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకీర్‌హుస్సేన్ అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పోతిరెడ్డిపల్లిలో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను, సదుపాయాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, మదన్, గోపాల్, గోవర్ధిని, పుణ్యానాయక్, సునీత, ప్రవీణ, లావణ్య, హేమలత, సత్యనారాయణ, నయీం, నాగేశం, సీఆర్‌పీ శేఖర్ పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మెటల్‌కుంట జడ్పీహెచ్‌ఎస్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రభాకరావు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రాజోల, కల్బెమల్, బసంత్‌పూర్ తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మహిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపు విచారకరం


మాట్లాడుతున్న గోదావరి అంజిరెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడి 9 ఏళ్ల కాలంలో అనేకసార్లు విద్యుత్ చార్జీలు పెంచడం విచారకరమని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ మాజీ ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పేరిటా ప్రభుత్వం ఏసీడీ చార్జీలను ఇష్టానుసారంగా వసూలు చేస్తోందని మండిపడ్డారు. రైతులకు 24గంటలు ఉచితంగా విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్నారే తప్ప దానిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలేదని ఆరోపించారు. నాయకులు శ్రీను, నవీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శిల్ప, అమృత, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల బంద్

సంగారెడ్డి టౌన్: రేషన్ డీలర్లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాలను బంద్ చేసినట్టు సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు శశికాంత్ చందన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా ఏరువాక వేడుకలు


బండ్ల ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

కోహీర్(జహీరాబాద్): మండల పరిధిలోని గొడిగార్‌పల్లి గ్రామంలో సోమవారం ఏరువాక పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లతో గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భవానిమాత, ఆంజనేయస్వామి ఆలయం, మల్లికార్జునస్వామి ఆలయాల్లో ప్రదక్షిణలు నిర్వహించారు.

పాఠశాల గేటు ఎదుట ఫెన్సింగ్


ఫెన్సింగ్ వేసిన దృశ్యం

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని సాయిపేట ప్రాథమికోన్నత పాఠశాల గేటు ముందు ఫెన్సింగ్ వైరు వేశారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పాఠశాల గేటు వరకు తన స్థలం ఉందంటూ కడీలతో ఫెన్సింగ్ వేశాడు. దీంతో విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తేలా ఉండటంతో అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మల్లేశంను వివరణ కోరగా గతంలో ఈ విషయమై ఫెన్సింగ్ వేసిన వ్యక్తిని పిలిచి గ్రామస్తుల సమక్షంలో ప్రశ్నించగా పాఠశాల గేటు ముందు వరకు తన స్థలం ఉందని సమాధానం చెబుతున్నాడని తెలిపారు. సదురు వ్యక్తి దగ్గర ఉన్న స్థలం పత్రాలను పరిశీలించి స్థలం కబ్జా జరిగిందా లేదా అనే విషయాన్ని రెండు రోజుల్లో తేలుస్తామన్నారు.

గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ఠాపన


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మగూడ గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లింగమయ్య, ఊరడమ్మ, గాలిపోచమ్మ, నవగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నేత రమేశ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


జిన్నారం: మొక్క నాటుతున్న హన్మంత్‌రావు, డీఎఫ్‌ఓ వెంకటేశ్వర్లు


కొండాపూర్: ర్యాలీ నిర్వహిస్తున్న తారా డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు


నారాయణఖేడ్: మొక్క నాటుతున్న న్యాయమూర్తి శ్రీధర్ మంథాని

జిన్నారం(పటాన్‌చెరు): మొక్కల సంరక్షణ.. అందరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి హన్మంత్‌రావు అన్నారు. గుమ్మడిదల మండలంలోని బొంతపల్లిలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కలిసి మొక్కలు నాటారు. డీఎఫ్‌ఓ వెంకటేశ్వర్లు జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ ప్రవీణ, ఎంపీటీసీ నాగేందర్‌గౌడ్, సర్పంచ్ నవీన, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

జహీరాబాద్: పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణఖేడ్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నారాయణఖేడ్ జూనియర్ సివిల్‌జడ్జీ కోర్టు న్యాయమూర్తి శ్రీధర్ మంథాని అన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో న్యాయవాదులు, అటవీశాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. అటవీశాఖ రేంజి అధికారి చంద్రశేఖర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ తెలిపారు. సోమవారం సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు, అర్థశాస్త్ర విభాగం, ఏకో క్లబ్ ఆధ్వర్యంలో విత్ యూ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సహకారంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి జగదీశ్వర్, ఏకో క్లబ్ కన్వీనర్ సుగుణావతి అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మేదపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో సర్పంచ్ పరమేశ్వర్, అంగన్‌వాడీ కార్యకర్త మహాన్తమ్మ, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ర్యాలీ

పటాన్‌చెరు టౌన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సాంబరాజు అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గొల్లబస్తీలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబరాజు మాట్లాడుతూ ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉంటూ కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీవాసులు సుశీల, కేశవులు, నవాజ్, విశ్వానాథం పాల్గొన్నారు.

ఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య ఆధ్వర్యంలో..

పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని పార్కులోని పరిసరాలను అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, మార్కెటింగ్ సెల్ ఇన్‌చార్జి పాండు, సిబ్బందితో కలిసి శుభ్రం చేసి పిచ్చిమొక్కలను తొలగించారు.

సంగారెడ్డి టౌన్: పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పసల్వాది గ్రామంలో ఎమ్మెన్నార్ ఉపాధ్యాయులు సోమవారం పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పట్నం రవితేజ, ఎమ్మెన్నార్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

7న లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన

మునిపల్లి(అందోల్): చిన్నచల్మెడ గ్రామ శివారులో శ్రీ సంగమేశ్వర ఎత్తి పోతల పథకం పనులకు ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేయనున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం కలెక్టర్ శరత్, ఎస్పీ రమణకుమార్, ఇరిగేషన్ ఈఈ అజయ్ కుమార్, జెడ్పీటీసీ మీనాక్షి స్థల పరిశీలన చేశారు. ఈనెల 7వ తేదీన శ్రీ సంగమేశ్వర ప్రాజెక్టు లిఫ్టు ఇరిగేషన్ పనులు ప్రారంభించడానికి మంత్రి వస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ మంద రాజశేఖర్, డీఎస్పీ రవీంద్రారెడ్డి, తహసీల్దార్ శివకుమార్, ఎంపీడీఓ హరివర్ధన్, సీఐ సంతోష్ కుమార్, ఉపసర్పంచ్ దత్తు, మండల వ్యవసాయాధికారి శివకుమార్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సాయికుమార్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దలోడి వడ్ల విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ చంద్రన్న, మండల నాయకులు శివశంకర్, మండల రైతు బంధు అధ్యక్షుడు పరశురాంగౌడ్ తదితరులు ఉన్నారు.

తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

జోగిపేట(అందోల్): సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలని ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. సోమవారం అందోల్‌లో విద్యుత్ ప్రగతిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు పనిగట్టుకొని బీఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. సంక్షేమ పథకాలను కేసీఆర్ ఇంట్లో నుంచి ఇస్తున్నాడా? అని ఎగతాళిగా మాట్లాడుతున్న ప్రతిపక్షాలకు సరైన బుద్ధి చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం పథకాలను వివరించి రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌ల నోర్లు మూయించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సుందరమ్మ ఆలయంలో సునీతాలక్ష్మారెడ్డి పూజలు


సునీతాలక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్, నాయకులు

హత్నూర(సంగారెడ్డి): మండల కేంద్రంలోని సుందరమ్మ జాతర ముగింపులో భాగంగా సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుందరమ్మ తల్లి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రార్థించినట్లు సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బండ్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరస్వామిగౌడ్, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు శివశంకరరావు, వార్డుసభ్యులు ఆసిఫ్, నర్సింలు, చాకలి నాగేష్ ఎంపీటీసీ విఠల్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

కళాకారులకు సన్మానం


హరిశంకర్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): శ్రీసాయి కిరణ్ కళామందిర్, ఏఎస్‌ఆర్ ఫౌండేషన్, పారిశ్రామికవేత్త అరవ రామకృష్ణ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బెల్ కమ్యూనిటీ సెంటర్‌లో ఎన్‌టీ రామారావు, గాయకులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు శతాబ్ది మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను, గాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సినీ దర్శకులు హరిశంకర్, ఏసీపీ కృష్ణప్రసాద్, సామాజికవేత్త అల్లం పాండురంగారావు, బీఆర్‌ఎస్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, శ్రీసాయికిరణ్ కళామందిర్ ప్రధాన కార్యదర్శి పెద్దినాగమోహన్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా విద్యుత్ విజయోత్సవ వేడుకలు

పుల్‌కల్(అందోల్): రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా సోమవారం సింగూరు విద్యుత్ కేంద్రంలో ఉద్యోగులు విద్యుత్ విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ కేంద్రం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ ప్రగతిపై టీవీలో వస్తున్న సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వీక్షించారు. విద్యుత్ ప్రగతిని వివరిస్తూ విద్యుత్ ఉద్యోగుల సమిష్టి కృషిని కొనియాడటంతో జెన్‌కో సిబ్బంది చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెన్‌కో ఏడీఈలు పాండయ్య, సౌజన్య, రాధిక, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కలాలి చంద్రయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఆర్టీసీ బస్‌పాస్‌లపై అవగాహన

పటాన్‌చెరు టౌన్: టీఎస్‌ఆర్టీసీ ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో ఆర్డినరీ, మెట్రో రూట్ పాసులు ఇటీవల జారీ చేసినట్టు ఏటీఎం బస్‌పాస్ నిర్వాహకుడు మహేష్ తెలిపారు. సోమవారం పటాన్‌చెరు బస్టాండ్‌లో ఎనిమిది కిలోమీటర్ల పరిధిలోని రూట్, ఆర్డినరీ, మెట్రో పాస్‌లపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో ఆర్డినరీ రూ.600, మెట్రో రూ.1000 చెల్లిస్తే నెల రోజుల పాటు బస్సుపాస్ అందజేస్తామని తెలిపారు.

◆ నేడు హనుమాన్ చాలీసా పారాయణం

నారాయణఖేడ్: ఖేడ్‌లోని కల్పన హనుమాన్ ఆలయంలో మంగళవారం సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

◆ ఘనంగా బ్రహ్మోత్సవాలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని రుక్మిణి సమేత మురళీకృష్ణ దేవాలయంలో సోమవారం బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారం రోజుల పాటు కొనసాగే బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

◆ 12 నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



పటాన్‌చెరు టౌన్: డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను నిర్వహించనున్నట్లు మాజీ ఎంపీపీ యాదగిరి తెలిపారు. సోమవారం ఆలయ ఉత్సవాలపై అర్చకులు నరసింహచారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సహాయ సహకారాలతో ఆలయాన్ని పునర్‌నిర్మిస్తున్నామని తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మధుసూదన్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, బాగయ్య, మల్లేష్, దశరథ్, ప్రభాకర్, సురేష్, సురేష్‌రెడ్డి, భరత్, ఎల్లేష్, కృష్ణ, అస్మాబేగం, పద్మ, మేరీ, లక్ష్మి, సంగీత, పద్మ, షెరీ, పాల్గొన్నారు.

◆ నిజాంపూర్‌లో వైద్యశిబిరం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): లేబర్ కార్డు కలిగిన కార్మికులకు ఉచితంగా వైద్యసేవలు అందించడం అభినందనీయమని సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నిజాంపూర్ గ్రామంలో సోమవారం తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ప్రధాన కార్యదర్శి సునీత, మాజీ సర్పంచ్ గోపాల్, నాయకులు దశరథ్, యాదమ్మ, రాములమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

◆ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని నందికంది గ్రామంలో రామలింగేశ్వర ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

◆ 'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

వట్‌పల్లి(అందోల్): కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు పట్లోళ్ల సురేఖ అన్నారు. సోమవారం వట్‌పల్లిలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ అంబర్యా, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్ధిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు కుతుబొద్దీన్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ దీప్లనాయక్, నర్సింలు పాల్గొన్నారు.

ఇప్పపల్లిలో..



జహీరాబాద్: మొగుడంపల్లి మండలంలోని ఇప్పపల్లి గ్రామంలో సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, బీఆర్‌ఎస్ నాయకులు నారాయణ, మల్‌శెట్టి, బస్వరాజ్, దేవయ్య, దావీదు, తుకారాం, కిష్టప్ప, రామ్‌శెట్టి, వీర్‌శెట్టి, యోహాన్, కంటివెలుగు శిబిరం ఇన్‌చార్జి డాక్టర్ శిరీష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మ, ఏఎన్‌ఎం సునీత, సిబ్బంది సుగుణమ్మ, సంగీత, మధు, సందీప్, రాహుల్, అశోక్ పాల్గొన్నారు.

◆ టవర్ పనులు నిలిపివేయాలని ఫిర్యాదు

హత్నూర(సంగారెడ్డి): నిబంధనలు విరుద్ధంగా సెల్ టవర్ నిర్మిస్తున్నారని, వెంటనే ఆపాలని సంగారెడ్డి జిల్లా డీపీఓకి సోమవారం ఫిర్యాదు చేసినట్లు షాదుల్లా నగర్ గ్రామస్తులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. షాదుల్ నగర్ గ్రామ శివారులో సర్వే నంబర్ 127 తుర్కల్ ఖానాపూర్ శివారులోగల భూమిలో సెల్ టవర్‌కు సంబంధించిన పనులు చేస్తున్నారు. టవర్ ఇళ్లకు దగ్గరగా ఉందని, అలాగే అక్కడే మరో సెల్ టవర్ ఉండటంతో రేడియేషన్‌తో అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఫిర్యాదు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో పంచాయతీ వార్డ్ మెంబర్లు తలారి అంజయ్య, చెక్కల సత్తయ్య , పిప్పడిపల్లి రాజు, చెక్కల ఆంజనేయులు, కుమ్మరి లక్ష్మీ, కృష్ణ, తలారి ప్రసాద్, తలారి మధు, తదితరులు ఉన్నారు.

